షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక

1st Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 330 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 28 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 330 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 28 November 2025 PAGES : 8 PRICE : 3/-


# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు



మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

మతం కంటే మానవత్వమే గొప్పదని కీలక వ్యాఖ్యలు

భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని పిలుపు

రాష్ట్ర, దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచన

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 27)**

మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జీద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని -మిగతా 2లో

# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను సీఎం చంద్రబాబు

అమరావతిలో శ్రీవారి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన

రూ.260 కోట్లతో రెండు దశల్లో అభివృద్ధి ప్రణాళిక

రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని టీటీడీకి సీఎం ఆదేశం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 27)**

రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ -మిగతా 2లో

# మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 27)**

మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు అంశంపై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. -మిగతా 2లో

# డీకే సీఎం అయితే నాకు ఓకే: సిద్ధూ సన్నిహితుడు




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 27)**

కర్ణాటకలో 'సీఎం మార్పు'పై పోరు ఇంకా కొనసాగుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అత్యంత సన్నిహితుడు, కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పునకు అధిష్ఠానం అంగీకరించిన క్రమంలో.. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు తాను పూర్తిగా మద్దతిస్తానని తెలిపారు. -మిగతా 2లో

# 'దిట్వా' తుపాను... 'దిట్వా' అంటే ఏంటో తెలుసా?

శనివారం నాటికి దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంపై ప్రభావం చూపే సూచన




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 27)**

నైరుతి బంగాళాఖాతంలో, శ్రీలంక తీరానికి సమీపంలో ఏర్పడిన వాతావరణ వ్యవస్థ గురువారం తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది గురువారం సాయంత్రానికి తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ తుపానుకు 'దిట్వా' అని నామకరణం చేశారు. ప్రపంచ వాతావరణ సంస్థ సభ్య దేశాల జాబితా ప్రకారం యెమెన్ దేశం ఈ పేరును సూచించింది. యెమెన్‌కు చెందిన సోకోత్రా ద్వీపంలో 'దిట్వా లగూన్' అనే పేరుతో ఒక చాలా ప్రసిద్ధమైన, అందమైన ఉప్పునీటి సరస్సు ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశం పేరునే, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుకు పెట్టారు.ప్రస్తుతం సముద్రంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వ్యవస్థ మరింత బలపడి తీరం వైపు కదులుతుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

ఈ తుపాను వాయవ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరప్రాంతాన్ని దాటి, శనివారం నాటికి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరితో పాటు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతం వైపునకు చేరుకుంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, తీరప్రాంత ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను కదలికలను నిరంతరం గమనిస్తూ, ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు ఏపీ విపత్తు నిర్వహణ -మిగతా 2లో

# ప్రపంచానికే ఆదర్శం మన యువత.. వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ



భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు

వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని

అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 27)**

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. -మిగతా 2లో

# విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 27)**

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు -మిగతా 2లో

# ఆకాశహర్మ్యాల్లో మంటలు.. కిటికీలకు అమర్చిన బోర్డులే ప్రమాదానికి కారణమా?



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,నవంబర్ 27)**

హాంకాంగ్‌లోని ఓ హౌసింగ్ కాంప్లెక్స్‌లో గల ఆకాశహర్మ్యాల్లో మంటలు చెలరేగి 50 మందికి పైగా మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆరు దశాబ్దాల్లో ఇదే అతిపెద్ద అగ్ని ప్రమాదమని స్థానిక అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి తాజాగా కీలక -మిగతా 2లో

# రాజధాని రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 27)**

రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ గురువారం మరోసారి సమావేశమైంది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే



శ్రావణ్‌కుమార్‌లతో కూడిన కమిటీ.. వివిధ అంశాలపై చర్చించనుంది. జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్, లంక భూముల రైతుల సమస్యల పరిష్కారంపై నేతలు చర్చించనున్నారు.వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కమిటీ కసరత్తు చేస్తోంది. రైతుల ప్లాట్‌లకు హద్దు రాళ్లు వేసి.. -మిగతా 2లో

# మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు

సూచించారు. 2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను... ఎవరినీ చేయనివ్వను సీఎం చంద్రబాబు

దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు. "దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు.

తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# రాజధాని రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ సమావేశం

వెంటనే అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించింది. గుంటూరు, మంగళగిరి నుంచి అమరావతికి వచ్చే రోడ్ల అభివృద్ధిపైనా కమిటీలో చర్చించనున్నారు. శనివారం ఉదయం మరోసారి సమావేశం కావాలని కమిటీ నిర్ణయించింది. మరోవైపు ఇవాళ సాయంత్రం 4 గంటలకు రాజధాని రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. రైతులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించనున్నారు.

## మొదటిపేజీ తరువాయి

# ఆకాశహర్మ్యాల్లో మంటలు.. కిటికీలకు అమర్చిన బోర్డులే ప్రమాదానికి కారణమా?

విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ భవంతుల కిటికీల వద్ద మరమ్మతుల కోసం ఉంచిన పాలిస్టరైన్ బోర్డుల వల్లే మంటల తీవ్రత పెరిగినట్లు తెలుస్తోంది.

**గంటలతరబడి మండుతూనే..**

ఈ అగ్ని ప్రమాదానికి కచ్చితమైన కారణమేంటో ఇంకా తెలియరాలేదు. అయితే, మంటల వ్యాప్తి మాత్రం అసాధారణ రీతిలో చాలా వేగంగా ఉందని ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. కిటికీల వద్ద బోర్డులు ఇందుకు కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. మరమ్మతుల నేపథ్యంలో ఈ భవంతులకు ఉన్న కిటికీలకు పాలిస్టరైన్ బోర్డులను అమర్చారు. దీనికి మండే స్వభావం ఎక్కువగా ఉంటుంది. నిన్న అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే మంటలు ఈ బోర్డులకు అంటుకున్నాయని, దీంతో వేగంగా పలు అపార్ట్‌మెంట్‌లకు వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఈ బోర్డులను ఎందుకు ఏర్పాటుచేశారన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా కొన్ని బ్లాక్‌లు మండుతూనే ఉన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**ఒక్కసారిగా ఏడు టవర్లకు పాకిన మంటలు**

ప్రమాదం జరిగిన హౌసింగ్ కాంప్లెక్స్‌ను 1983లో నిర్మించారు. ఇందులో మొత్తం 8 టవర్లు ఉన్నాయి. ఒక్కోటి 31 అంతస్తులతో ఉన్న ఎత్తైన కట్టడాలివి. అయితే, ఈ టవర్లన్నీ చాలా దగ్గర దగ్గరగా ఉన్నాయి. మొత్తం 1,984 ఫ్లాట్లు ఉండగా.. ఇందులో దాదాపు 4,600 మంది నివసిస్తున్నారని అధికారులు తెలిపారు. నిన్నటి ఘటనలో ఇందులోని 7 టవర్లకు మంటలు అంటుకున్నాయి. ప్రస్తుతం ఈ భవన సముదాయాలకు మరమ్మతులు చేస్తున్నారు. ఈ పనుల కోసం వెదురు బొంగులు, ఆకుపచ్చ రంగులో ఉండే నిర్మాణ మెష్‌ను ఏర్పాటుచేశారు. వీటివల్ల కూడా మంటల తీవ్రత పెరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇవి అగ్నినిరోధక ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా, లేదా అనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో 40శాతానికి పైగా 65ఏళ్ల పైబడినే వారేనని తెలుస్తోంది. వీరు భవనం నిర్మించినప్పటి నుంచి ఇందులోనే ఉంటున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

**కిటికీల వద్దే సిగరెట్ పీకలే కాల్చాయా..?**

ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. "మరమ్మతుల పేరుతో ఏడాదికి పైగా అపార్ట్‌మెంట్ కిటికీలను సీల్ చేసే ఉంచారు. చాలా కిటికీల వద్ద సిగరెట్ పీకలు కన్పించాయి. వీటి గురించి అడిగినా ఎవరూ పట్టించుకోలేదు. మరమ్మతుల సమయంలో కొన్ని ఫైర్ అలారమ్‌లను ఆపివేశారు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు విషయం అందరికీ తెలియలేదు. ఇది ప్రమాదం కాదు. చాలామంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు" అని స్థానిక మహిళ ఒకరు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 55 మంది మృతిచెందగా.. ఇంకా 270 మందికి పైగా ఆచూకీ తెలియరాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ భవంతులు మంటల్లో కాలిపోతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

**60 ఏళ్లలో భారీ దుర్ఘటన..**

హాంకాంగ్‌లో ఈ స్థాయిలో అగ్నిప్రమాదం జరగడం 60 ఏళ్లలో ఇదే తొలిసారి. అంతకుముందు 1962లో షామ్ షుయ్ పో ప్రాంతంలో ఓ భవనంలో మంటలు చెలరేగి 44 మంది మృతి చెందారు. ఆ భవనంలో భారీగా బాణసంచాను నిల్వ ఉంచారు. దీంతో ప్రమాద తీవ్రత పెరిగినట్లు నాడు అధికారులు వెల్లడించారు. ఇక, 1996లో గార్లే బిల్డింగ్‌లో జరిగిన ప్రమాదంలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు.

# 'దిట్వా' తుపాను... 'దిట్వా' అంటే ఏంటో తెలుసా?

సంస్థ సన్నద్ధమైంది. చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం, గురువారం దక్షిణ తమిళనాడు, డెల్టా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రత మరింత పెరగనుంది. ముఖ్యంగా డెల్టా, దాని పరిసర జిల్లాల్లో శుక్రవారం నాడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం నాటికి ఈ వాతావరణ వ్యవస్థ తీరం వెంబడి ఉత్తరం వైపు కదులుతున్న కొద్దీ, ఉత్తర తమిళనాడు జిల్లాల్లోనూ భారీ వర్షాలు నమోదవుతాయని అధికారులు వివరించారు.

ఇదిలా ఉండగా, ఈశాన్య ఇండోనేషియా, మలక్కా జలసంధిపై కేంద్రీకృతమైన 'సెన్యార్' అనే మరో తుపాను తూర్పు వైపుగా కదులుతోంది. అయితే ఈ తుపాను వల్ల తమిళనాడుకు గానీ, భారత తీరానికి గానీ ఎలాంటి ముప్పు లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత.. వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ

దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# డీకే సీఎం అయితే నాకు ఓకే: సిద్ధూ సన్నిహితుడు

ఓ మీడియాతో మాట్లాడుతూ పరమేశ్వర ఈ వ్యాఖ్యలు చేశారు. 'సీఎం ఆకాంక్షల గురించి ఎవరైనా అడిగితే.. నేను రేసులో ఉన్నానని చెబుతుంటా. కానీ, అధికార మార్పిడి జరిగి.. డీకేకు సీఎం బాధ్యతలు అప్పగించినా మేము దానికి అంగీకరిస్తాం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా తనకు కూడా ముఖ్యమంత్రి అవ్వాలనే ఆకాంక్ష ఉందన్నారు. పార్టీ కోసం తాను చేసిన కృషి గురించి హైకమాండ్‌కు పూర్తిగా తెలుసని, తుది నిర్ణయం వారిదేనన్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కర్ణాటక సీఎం పదవికి తగిన వ్యక్తి అన్నారు. అయితే, సిద్ధూ, డీకేల మధ్య ఎలాంటి ఒప్పందం జరిగిందనే విషయం తనకు తెలియదు' అని అన్నారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ఇంకా తెరపడలేదు. సీఎం సీటు కోసం సిద్ధూ, డీకేల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతుంది. ఈ క్రమంలో సిద్ధూ శిబిరం నుంచి ఇలాంటి ఓ ప్రకటన రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**మాట నిలబెట్టుకోవడం..**

నాయకత్వ మార్పుపై ఊహాగానాల వేళ.. డీకే శివకుమార్ పెట్టిన పోస్టు ఆసక్తిరంగా మారింది. మాట నిలబెట్టుకోవడం అనే అర్థం వచ్చేలా ఆయన ఎక్స్‌లో ఓ పోస్టర్‌ను పంచుకున్నారు. దానిపై 'ఒక మాటకు ప్రపంచానికి ఉన్నంత బలం ఉంటుందనే సామెత ఉంది. అంటే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రపంచంలోనే అతిముఖ్యమైన శక్తుల్లో ఒకటి. అది న్యాయమూర్తి, భారత రాష్ట్రపతి, నేను, మీరు, ఎవరైనా.. ఇచ్చిన మాటను గౌరవించాలి' అని ఉంది. అధిష్ఠానాన్ని ఉద్దేశించే ఆయన ఈ పోస్టు పెట్టారంటూ నెట్టింట చర్చ జరుగుతుంది. కాగా.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే అధిష్ఠానం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# విద్యార్థుల మాక్ అసెంబ్లీని చూసైనా జగన్ నేర్చుకోవాలి

తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

# మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర సేకరణకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. పౌల్ట్రీ, విత్తన, ఫార్మా సంస్థలు కొనుగోలును మరింత వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సేకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించామని తెలిపారు. ఈ విడత 1.42 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయగా.. 8.18 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు.

# పేద ప్రజలకు అండ సీఎం సహాయ నిధి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ

## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)**

పేద ప్రజలకు ఆర్థికంగా అండ ఉండాలన్న ఉద్దేశ్యంతో, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 106 మంది లబ్ధిదారులకు రూ.55.08 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదన్న ఉద్దేశ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలో 106 మందికి రూ.55.08ల చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 1167 మంది లబ్ధిదారులకు రూ.9.04 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కొండపి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నట్లు మంత్రి అన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంట మందికి ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నెలా 1వ తేదీన ఎన్టిఆర్ భరోసా పింఛన్లు 4వేలు, 6వేలు, 10వేలు, 15 వేల రూపాయల వంతున సంవత్సరానికి 3 వేల కోట్ల రూపాయలు అందచేయడం జరుగుచున్నదన్నారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లాకు అడుగులు పడినట్లు మంత్రి తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



# యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకంకు భూ సేకరణ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 27)**

యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం వినియోగంలోకి రావాలంటే భూ సేకరణ తప్పనిసరిగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణపై గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఎత్తిపోతల పథకానికి భూమిలిచ్చిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ అన్నారు. చట్టం నిబంధనలు అనుసరించి రైతులకు మేలు చేయడానికే యంత్రాంగం ఉందన్నారు. ఈ పథకం కింద 340.23 ఎకరాల భూ సేకరణ పెండింగ్ లో ఉందన్నారు. కొరిశపాడు మండలం పమిడిపాడు రెవిన్యూ గ్రామం పరిధిలో భూమి సేకరణకు 2011 సంవత్సరంలోనే అధికారికంగా ప్రకటన జారీ అయ్యిందన్నారు. 2013 భూ సేకరణ సవరణ చట్టం ఆధారంగా నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోర్టును ఆశ్రయించడంతోనే పెండింగ్ లో ఉందన్నారు. రైతుల అభిప్రాయాలను సేకరించి జిల్లా కలెక్టర్ నిర్ణయంపై నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించిందన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఉప కలెక్టర్ విజయ జ్యోతికుమారి, పమిడిపాడు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఉపాధ్యాయుడికి దేహశుద్ధి



షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)
బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి తీరుపై నాగులుప్పలపాడు మండలం బి. నిడమానూరు హైస్కూల్లో విచారణ చేపట్టిన డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వరరావు, జిసిడిఓ హేమలత. బ్రాహ్మణ నిడమానూరు జిలా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలను లైంగికంగా వేధించాడని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు బక్కమంతుల వినయ్ పై నాగుప్పలపాడు పోలీసుస్టేషన్లో కేసు నమోదు. పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థినులను లైంగికంగా వేధింపులకు గురిచేశాడని పోలీసులు క్రైమ్ నెంబర్ 203/2025 అండర్ సెక్షన్ 75 బిఎన్ఎస్ సెక్షన్ 10, 12 ఆఫ్ పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు చేపట్టారు.




# ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ అందిస్తాం

**90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు**

**లో ఓల్టేజ్ నివారణకు సబ్ స్టేషన్ల నిర్మాణం**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 27)
అర్హత కలిగిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తామని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సేవలో - మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కేవలం ప్రభుత్వం వైపు నుంచి మాత్రమే కాకుండా రైతులు కూడా పంట మార్పిడి పై దృష్టి సారించి మెరుగైనా దిగుబడులు సాధించాలని కోరారు. సేంద్రీయ వ్యవసాయం దిశగా అన్నదాతలు అడుగులు వేస్తే బాగుంటుందని పేర్కొన్న మంత్రి గొట్టిపాటి.. పంటలకు పురుగుమందు వాడకం తగ్గించాలని సూచించారు. గత ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బును చెల్లించలేదని తెలిపిన మంత్రి... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. రైతు సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రసంగించిన మంత్రి గొట్టిపాటి...

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 27)
మార్కాపురం జిల్లాను ప్రకటించిన సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తాడేపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి మార్కాపురం జిల్లా ప్రకటించడం పై మార్కాపురం జిల్లా ప్రజల తరుపున అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మార్కాపురం జిల్లా అభివృద్ధికి సంపూర్ణంగా సహకరించి వెనుకబడ్డ ప్రకాశం జిల్లాను త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయనను కోరారు.



# రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)
రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రియల్ టైం గవర్నెన్స్, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ

# ఒంగోలులో కలిసిన అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు

**పొదిలి, కొనకనమిట్ల మండలాలు మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోకి**

**దర్శి నియోజకవర్గం అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలోకి**

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)
గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అశాస్త్రీయ జిల్లా విభజన కు శాస్త్రీయుత చేకూర్చి ప్రజల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను చేయడంతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలోకి చేరుస్తామని ఎన్నికల

# నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓలను నియమించడానికి ప్రతిపాదనలు పంపిస్తాం

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్‌కు వివరించిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్**




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 27)
రాష్ట్ర సచివాలయంలోని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 కోసం సన్నాహక కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. బాపట్ల జిల్లా, కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ డిఆర్ఓ.జి.గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారి ఆదేశాల మేరకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు మరియు ఈఎస్ఏలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలు మ్యాపింగ్ 49.56 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓలను నియమించడానికి ప్రతిపాదనలు పంపిస్తామని, బిఎల్ఓలకు ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# మళ్ళీ ప్రారంభమైన నీటి రవాణా

**అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**

**నీటి రవాణా చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 27)
గత ఐదు రోజులుగా కనిగిరిలో ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా ఆగిపోయింది. మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వలనే నీటి రవాణా ఆగిందని షణ్ముఖ వెలుగు దినపత్రికలో మాత్రమే వరుస కథనాలు వచ్చాయి. స్పందించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి గురువారం మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ ను పిలిపించారు. నీటి రవాణా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించనని హెచ్చరించారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన నీటి రవాణా ప్రారంభించాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. దీంతో గురువారం ఉదయం 11 గంటల నుంచి నీటి రవాణా ప్రారంభమైంది. ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా ప్రారంభం కావడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న ఎస్సీ, ఇందిరా కాలనీ, శివనగర్ కాలనీ, తదితర ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.
షణ్ముఖ వెలుగులో వచ్చిన కథనాల పై ఎమ్మెల్యే ఉగ్ర స్పందించి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాక వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా చేయాలని ఆదేశించడం ఆనందదాయకమని మహిళలు తెలిపారు.




షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
నేటి నుంచి నీటి రవాణా
వెలుగు కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు






# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు భాగంగా ప్రకాశం జిల్లా ఇన్చార్జి ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు గురువారం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహం అనేది ఒక సామాజిక దురాచారం, చట్ట ఉల్లంఘన, ఇది బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధిని అడ్డుకుంటుందని మరియు వారి కలలను సహకారం చేసుకోకుండా నిరోధిస్తుంది. పోలీస్ అధికారులు, సిబ్బంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తానని, నా కుటుంబంలో పరిసరాలలో లేదా సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తానని, బాల్య వివాహ ప్రయత్నాన్ని పంచాయితీ మరియు ప్రభుత్వ అధికారులకు నివేదిస్తాను. అందరూ పిల్లల విద్యా మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను మరియు బాల్య వివాహ రహిత భారత సృష్టికి నేను మద్దతుగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రజలు కూడా ఈ సమస్య గురించి అవగాహన పెంపొందించుకొని, బాల్య వివాహాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రామయపాలెం మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 27)

మండలంలోని రామయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మురారి పెద్ద ఎల్లయ్య మరణించగా పార్థివ దేహానికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పెద్ద ఎల్లయ్య లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, మండల యువ నాయకుడు సేనారెడ్డి, ఎంపీపీ గురవయ్య మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బుజ్జి, సర్పంచ్ ఆదినారాయణ, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ అందిస్తాం

మొదటి విడతలో ఇనాం భూముల రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు అందక పోవడంతో స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు వెల్లడించారు. మొదటి విడత రూ.5 వేలు అందని రైతులకు రెండో విడత రూ.5 వేలు కలిపి జమ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రెండవ విడతలోనూ నిధులు జమకాని కొంత మంది ఇనాం రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతుల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం, స్ప్రింక్లర్ల వంటి కొన్ని వ్యవసాయ పరికరాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అయితే వాటిని 100 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా లో ఓల్టేజ్ ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నామని చెప్పారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా బల్లికురవ మండలంలోని తొమ్మిది గ్రామాల పరిధిలో రూ.8.10 కోట్లతో సబ్ స్టేషన్లను నిర్మించామని స్పష్టం చేశారు. అనంతరం గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.



ముఖ్యమంత్రికి ధన్యవాదాలు...

అద్దంకి ప్రజల చిరకాల కోరికైన రెవిన్యూ డివిజన్‌తో పాటు అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపడంపై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు అద్దంకి ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు విన్నవించుకున్నాసమస్య పరిష్కారం కాలేదన్నారు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా అడిగితే, ప్రజల కోరిక మేరకు అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. అద్దంకి



నియోజకవర్గంలో వెయ్యి ఎకరాలతో రెనోవబుల్ ఎనర్జీ పార్క్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనితో అద్దంకి ప్రాంత యువతకు ఈ ప్రాంతంలోనే ఉద్యోగాలు లభిస్తాయని, భవిష్యత్ బావుంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఆరుగురుకి ఎల్ఓసీలను అందజేశారు. అద్దంకి నియోజవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సుమారు 1922 మంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా రూ.18 కోట్ల విలువైన వైద్య సహాయం అందించామన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



ప్రధాన కార్యదర్శి మాట్లాడు తూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ వసతి గృహాలు, గురుకుల పాఠశాల లకు ప్రభుత్వం మంజూరు చేసిన కమ్యూనిటీ కాంప్లెక్స్ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు సంక్షేమ వసతి గృహాలను రెగ్యులర్ గాతనిఖీలు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనితీరును మెరుగు పరచాలని ఆయన అధికారులకు చెప్పారు. అన్నా క్యాంటీన్‌లో పేద ప్రజలకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంతృప్తి చెందే విధంగా పరిష్క రించాలని ఆయన అధికారులకు చెప్పారు.రాష్ట్రంలో కోస్తా జిల్లాల్లో రాబోయే రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్య సేకరణ నిలుపుదల చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని అధికారులకు చెప్పారు. ప్రకాశం జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో లేట్ రబీలో వరి ధాన్య సేకరణ డిసెంబరు లేదా జనవరి మాసము నుండి నుండి ప్రారంభం అవుతుందని చెప్పారు. జిల్లాలో వరి ధాన్య సేకరణకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కమ్యూనిటీ కాంప్లెక్స్ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామనిఈ సందర్భంగా చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ నాయక్, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో కలిసిన అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు

సమయంలో జిల్లాలో జరిగిన పలు బహిరంగ సభల్లో ఆయన హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు నేడు మార్కాపురం జిల్లాను ప్రకటించారు. గురువారం అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో ఆ రెండు నియోజకవర్గాల్లోని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఇప్పటి వరకు కనిగిరి డివిజన్‌లో ఉన్న పొదిలి, కొనకనమిట్ల మండలాలను మార్కాపురం రెవెన్యూ డివిజన్ లో కలుపుతూ కూడా మరో నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాటు కనిగిరి డివిజన్‌లో ఉన్న పొన్నలూరు, మర్రిపూడి మండలాలను తిరిగి కందుకూరులోకి చేరుస్తూ మరో నోటిఫికేషన్ విడుదల చేశారు. అదే విధంగా దర్శి నియోజకవర్గంలో దర్శి, ముండ్లమూరు, తాళ్ళూరు, దొనకొండ, కురిచేడు మండలాలను అద్దంకి రెవెన్యూ డివిజన్ పరిధిలోకి చేర్చారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే 30 రోజుల్లో తెలియజేయాలని ఆ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

# ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 27)


మండలంలోని చెరుకూరు రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 787/1 లోని ప్రభుత్వ భూములలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ వి పుల్లారావు సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి విజయ్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి శివకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు దొంగతనం చేసే వ్యక్తులు అరెస్టు - నగలు స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

రైల్వేలో దొంగతనాలు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు రూ.48 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని రైల్వే డిఎస్పి జి మురళీధర్ తెలిపారు. ఒంగోలు నగరంలోని రైల్వే స్టేషన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన చార్మినార్ ఎక్స్ప్రెస్ రైలులో రిజర్వేషన్ బోగీలో వెళుతున్న భార్యాభర్తల బ్యాగులను దొంగలు దొంగిలించి వాటిలోని బంగార ఆభరణాలను తీసుకువెళ్లారు దానిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు టీములను ఏర్పాటు చేసి రెండు టీముల ద్వారా సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను కనుగొనడం జరిగిందని తెలిపారు. వీరు పాత నేరస్తులుగా గుర్తించినట్లు అన్నారు ఒక వ్యక్తి తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా, మరొక వ్యక్తి గుంటూరు జిల్లా కొత్తపేటకు సంబంధించిన వ్యక్తిగా గుర్తించామని అన్నారు. బెంగళూరుకు చెందిన కలికి కోదండరామిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని అన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన వారిలో ఒంగోలు సిఐ మౌలాలి షరీఫ్, నెల్లూరు సిఐ సుధాకర్, పోలీస్ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.





# రైతును రాజుగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం

## సమావేశంలో ప్రసంగిస్తున్న ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు











**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 27)**

రైతును రాజుగా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండలంలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో గురువారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు అభివృద్ధి పథంలో సాగేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీ ఎం పవన్ కల్యాణ్ సారథ్యంలో ప్రజాప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా రాయితీ పథకాలు అమలు చేయటంతో పాటు నగదు ప్రోత్సహకాలను అందజేస్తున్నట్టు చెప్పారు. రైతుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తు న్నట్టు చెప్పారు. ప్రపంచమార్కెట్లో గిరాకీ లభించే విధంగా నాణ్యమైన ఉత్పత్తులు సాధించేలా ప్రకృతి సేద్యాన్ని పెంపొందించే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. నీటి భద్రత సాధించేందుకు జలవనరులను పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేయటమే కాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుండటంతో ప్రజాప్రభుత్వం పట్ల అన్నివర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. అదే గ్రామంలో యస్ కొత్తపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దిలీప్ కుమార్, ఎంపీడీవో జాన్ సుందరం, పంచాయతీ రాజ్ డిఈ, నాయకులు, మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ నక్క శ్రీనివాసు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటిసి గుమ్మ గంగరాజు యాదవ్, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మండల నాయకులు దుగ్గెంపూడి కొండారెడ్డి, గ్రామ నాయకులు చిన్న వెంకటరెడ్డి, ఆనేక్కాల శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటిసి జడ్డ రవి, బిజెపి మండల కన్వీనర్ కడెం రామయ్య, సర్పంచి రామకృష్ణారెడ్డి, ఆకుమల శ్రీనివాసరెడ్డి, చిన్న కొండారెడ్డి, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో రైల్వేస్టేషన్ రోడ్డు కరెంట్ స్తంభాలను చుట్టేసిన చెట్లు, తీగలు





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 27)**

రైల్వేస్టేషన్ రోడ్డులో నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రదేశం. కాని ఆ వీధిలో రోడ్లు సరిగా ఉండవు. విద్యుత్ స్తంభాలకు కరెంట్ ఉండదు. కరెంట్ బిల్లులపై ఉన్న శ్రద్ధ విద్యుత్ అధికారులకు కరెంట్ విషయంపై మాత్రం ద్రుష్టి ఉండదు. అక్కడ రోడ్లు, వీధి లైట్లు సరిగా లేకపోయినా అలాగే తిరుగుతున్న ప్రయాణికులు, పాదచారులు. చీకటి పడితే ఎక్కడినుండి ఎలాంటి విషపురుగులు వస్తాయో అని తమ మొబైల్ లైట్ల సాయంతో స్థానికులు తిరిగే పరిస్థితి నెలకొన్నా మాకు కరెంట్ బిల్లులు మాత్రమే ముఖ్యం అనేలా ప్రవర్తిస్తున్న విద్యుత్ అధికారులు. ఇప్పటికైనా మా వీధిని గుర్తించి మాకు రోడ్లు, వీధి లైట్లు వేసి విద్యుత్ స్తంభాలను చుట్టుకొని ఉన్న చిల్లచెట్లను తొలగించాలని చీకటి సమయంలో ఇక్కడ కుక్కలు, పందులు మాత్రమే కాకుండా పెద్ద విషసర్పాలు తిరుగుతున్నాయని కనుక విద్యుత్ అధికారులు రైల్వే స్టేషన్ రోడ్డులో వెలగని వీధి లైట్లను వెలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులోకి రానున్న మరో లిఫ్టు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరో లిఫ్టు అందుబాటులోకి రానున్నది. దివ్యాంగులకు టాయిలెట్లు, ఒకేసారి 13 మంది వినియోగించుకునేలా లిఫ్ట్ నిర్మించేలా రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చర్యలు తీసుకున్నారు. ఇందుకోసం దివ్యాంగుల సంక్షేమ శాఖ నుంచి రూ.47 లక్షలను మంజూరు చేశారు. వీటిలో మొదటి విడతగా రూ.23.5 లక్షలను విడుదల చేశారు. వివిధ పనుల నిమిత్తం ప్రకాశం భవనానికి వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా ఈ నిధులతో పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు ఆయన సూచించారు. దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పించేలా నిధులు విడుదల చేసిన మంత్రికి జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటికే ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తన ఎంపీ ల్యాడ్స్ నిధులతో కలెక్టరేట్లో లిఫ్ట్ ఏర్పాటుకు సహకారం అందించిన విషయం తెలిసిందే. ప్రకాశం భవనంలో కల్పిస్తున్న ఈ సదుపాయాల పై ప్రజలు, ముఖ్యంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 27)**

ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం సేకరణ ప్రక్రియను అధికారులు మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. నియమించిన నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలకు వెళ్లి అక్కడే ఉండాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి తక్షణమే కలెక్టరేట్‌కు సమాచారం పంపాలన్నారు. అధికారులకు కేటాయించిన ఆయా ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించాలన్నారు. ఈ నెల 30వ తేదీన, డిసెంబర్ ఒకటో తేదీన బాపట్ల జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైనన్ని టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామన్నారు. వర్షం రాకముందే ధాన్యం ఆరబెట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే ఆర్ఎస్ కెలలో ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలకు గోనె సంచులు సమృద్ధిగా కేటాయించామన్నారు. రైతులు ఎవరు కాల్ చేసినా అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. జిపిఎస్ నమోదు చేసుకున్న వాహనాలను మాత్రమే అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 505 వాహనాలను ఆర్ ఎస్ కె ల అనుసంధానించామన్నారు. అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.




# పేద విద్యార్థులకు స్వెటర్లు, విద్యా సామాగ్రి అందజేత




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 27)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 20 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో స్వెటర్లు, విద్యా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ బిగ్ హెల్ప్ సంస్థ వారు పాఠశాలలోనే పేద బలహీన వర్గాలకు చెందిన 20 మంది విద్యార్థులకు విద్యాభివృద్ధిని కోరుతూ 2010 నుండి ప్రతి నెల విద్యార్థులకు సంబంధించిన వస్తువులను అందించడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ వారు అందిస్తున్న సహాయ, సహకారాలతో విద్యా సామర్థ్యాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి అనంతరం ఇదే తరహాలో మీరు కూడా పేద విద్యార్థులకు దోహదకారులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవార్డు డైరెక్టర్ కె ప్రవీణ్ కుమార్, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ పి మల్లికార్జున్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయితే ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, నవంబర్ 27)**

మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా గురువారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తాడేపల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు కనిగిరి డివిజన్‌లో కలుస్తాయనే అనుమానాలు, ఆందోళనలు ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో, ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కారం కోసం ఎమ్మెల్యే నిరంతరంగా కృషి చేశారు. గత కొంతకాలంగా ఆయన పలుమార్లు అధికారులను, మంత్రులను, ముఖ్యంగా ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా కలిసి గిద్దలూరు నియోజకవర్గానికి అన్యాయం జరగకుండా చూడాలని, అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాంతంలోని ఆరు మండలాలు మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగాలనే విషయాన్ని స్పష్టంగా వివరించారు. గిద్దలూరు ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా అవసరాలు అన్నింటినీ సమగ్రంగా వివరించి, ప్రజా ప్రయోజనాలను సమర్థవంతంగా ప్రతిపాదించారు. అశోక్‌రెడ్డి పట్టుదల, ప్రజల తరఫున చేసిన నిరంతరమైన పోరాటం చివరకు ఫలించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలను మార్కాపురం డివిజన్‌లోనే కొనసాగించేలా సానుకూలంగా అంగీకరించారు. ఈ నిర్ణయం గిద్దలూరు ప్రజల్లో ఎంతో ఆనందాన్ని, ఉపశమనాన్ని కలిగించింది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కీలక నిర్ణయం గిద్దలూరు ప్రాంతానికి పరిపాలనా సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేరడానికి దోహదం చేస్తుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు ప్రజల హక్కుల కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కృషి చేస్తానన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 27)**

శుక్రవారం 33/11కేవీ ఉలవపాడు సబ్ స్టేషన్‌కు సంబంధించిన 11 కేవీ ఉలవపాడు ఫీడర్ మరమ్మతు నిమిత్తం కొల్లూరుపాడు, ఉలవపాడు గ్రామపంచాయతీ, దాని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేయబడుతుందన్నారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాల్సిందిగా సింగరాయకొండ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోరారు.

# సేవాకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 27)
దేవస్థాన కమిటీలు ఆధ్యాత్మిక కార్యక్రమాలుతో పాటు సేవాకార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం షిరిడి సాయిబాబా దేవస్థానంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. దేవస్థాన కమిటీ పేదలకు సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దుప్పట్లు పంపిణీకి కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి గారు, దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, దేవస్థానం కమిటీ వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తంగుటూరి గోవింద రావు,టీవి కృష్ణారెడ్డి, గాదంశెట్టి లక్ష్మణ కుమార్, అరుణోధర్, రాచమడుగు సంజీవయ్య ,దేవకి శ్రీ నివాసులు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బోయిళ్ళ తిరుపతి రెడ్డి, కుందురు తిరుపతి రెడ్డి, అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, సంయుక్త కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, వీసీ రామశాస్త్రి, శ్రీ రాం మురళి, మండ్లా వెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఫిరోజ్, కమిటీ సభ్యులు సాని కొమ్ము తిరుపతి రెడ్డి,పాల్వాది జయరాం, పాల్వాది జగదీష్, బచ్చు వెంగళరావు, రాచర్ల నరేష్, అద్దంకి సుబ్రహ్మణ్యం, తాళ్లూరి చంగాలయ్య, పైడిమర్రి సుబ్బయ్య, పేర్ల రమేష్,అరుణోధర్, టీవి కృష్ణారెడ్డి , గాదంశెట్టి లక్ష్మణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయి బాబా భక్తులు, పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# తర్లుపాడు హిందూ స్మశాన వాటికకు చేయూత



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 27)
మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మార్కాపురం శాఖ వారు తర్లుపాడు హిందూ స్మశాన వాటికకు చేయూతను అందించారు. తర్లుపాడు హిందూ స్మశాన వాటికకు స్వచ్ఛంద సేవ సంస్థ మార్కాపురం శాఖ పాడే మోసే స్ట్రక్చర్ ను సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు అయినటువంటి కశెట్టి జగన్ బాబు కు అందజేశారు ఈ సందర్భంగా కశెట్టి జగన్ మాట్లాడుతూ దాతల సహాయం తో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేస్తున్నామని అభివృద్ధికి ఇంకా దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్నా రాము, కోశాధికారి తడికమల్ల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ రామాంజనేయులు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మనం ఎంత పెద్ద వారమైనా, ఎన్ని విజయాలు సాధించిన చివరి మజిలీ అయినటువంటి స్మశాన వాటిక ప్రతి ఒక్కరికి అవసరం అని అభివృద్ధి కి సహకరించాలని దాతలు ముందుకు రావాలని కోరారు.

# ఆకాశమంత అభివృద్ధే లక్ష్యం

### ఎమ్మెల్యే జూలకంటి

**వరికపూడిశెల పూర్తయ్యే వరకు విశ్రమించను**
**అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యం**
**తెలంగాణ లిక్కర్ దందాపై ఉక్కుపాదం మోపుతాం**
**బైపాస్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 27)
ఆకాశమంతా అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉద్ఘాటించారు. గురువారం పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ప్రధాన ద్వారం ముందు భాగంలో మాచర్ల, రెంటచింతల, గురజాల పట్టణాలకు సంబంధించిన ఇన్నర్ బైపాస్ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ లావు కృష్ణదేవరాయులు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు కలిసి భూమిపూజ చేశారు. రూ.54.09 కోట్ల నిధులతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై మాట్లాడతారు. ఈ సందర్భంగా ఏడాదినర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో అమలు చేస్తున్న అనేక అభివృద్ధి పనులు, ఇచ్చిన హామీ మేరకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎంపీ లావు వివరించారు. పార్లమెంట్ పరిధిలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు ఉన్నతంగా పుంజుకుంటేనే ప్రాంతాల అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పార్లమెంటు పరిధిలో ఇప్పటికే వేల కోట్లతో దాదాపు 231 కిలోమీటర్ల మేరకు నూతన హైవే రోడ్లను నిర్మించుకున్నామని వివరించారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేసే వరకు విశ్రమించేది లేదన్నారు. త్వరలో అన్నీ అనుమతులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని ముగించుకుని పనులను పరుగులు పెట్టిస్తామని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ.124 కోట్లతో అమృత్ పథకాల పనులకు త్వరలో శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.

**అరాచకం రాజ్యమేలితే.. అభివృద్ధి శూన్యం**
**ఎమ్మెల్యే జూలకంటి**

ప్రాంతీయంగా అరాచకం రాజ్యమేలితే అభివృద్ధి శూన్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నమ్మిన సిద్దాంతానికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని.., ఆ ప్రశాంతతను పాడు చేసేందుకే వైసీపీ అలజడులు సృష్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన 15 ఏళ్లుగా మాచర్ల అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల హామీ కార్యరూపం దాల్చిందన్నారు. పట్టణ చరిత్రలో రూ. 54.09 కోట్లతో రోడ్లు విస్తరణ జరగటం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ లిక్కర్ ను మాచర్లకు తీసుకొచ్చి అమ్మకాలు జరిపి, ఆదాయానికి గండికొడుతున్న ఏ ఒక్క వైసీపీ అక్రమార్కులను వందిలిపెట్టమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఆర్ అండ్ బీ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాఠశాలకు రూ.2 లక్షల విలువగల కిటికీలు, బీరువాలు అందజేత

### ఎన్ఎస్‌కేసీ ట్రస్ట్ తరపున సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)
డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ తరపున ఒంగోలు అగ్రహారం లో గల మున్సిపల్ హై స్కూల్ కి రూ.2 లక్షల విలువగల పది కిటికీలు, రెండు బీరువాలు అందజేశారు. గతంలో హై స్కూల్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో కన్వీనర్, వికసిత భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి గారిని కిటికీలు, బీరువాలు కావాలని కోరగా ఆయన అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వాటిని పాఠశాలలో అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకి, ఆపదలో ఉన్న వాళ్లని ఆదుకునేందుకు అవసరమైన సాయం అందజేసేందుకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుంది అని నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహం, మహిళా నాయకురాలు తీగల సత్యవతి , 5వ మండల అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, 1వ మండల కన్వీనర్ కొప్పురి సతీష్, జిల్లా బీజేపీ మహిళా నాయకురాలు లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌రావు, 3వ మండల కన్వీనర్ ఊటుకూరి మహేష్, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.





# ఈ ప్రాంత ప్రజలు జన్మజన్మలకి నారా చంద్రబాబునాయుడుకి రుణపడి ఉంటాం

### నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ కందుల రామిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 27)
మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం మార్కాపురం పట్టణంలోని 25వ వార్డులో ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు, మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటారన్నారు. అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని గతంలో కోరామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు ఎంతో వివక్షతో ఈ ప్రాంతాన్ని విస్మరించారన్నారు. గతంలో హామీ ఇచ్చిన విధంగానే ఇప్పుడు మార్కాపురం జిల్లా ప్రకటించటం చంద్రబాబు నాయుడుకి ఈ ప్రాంత ప్రజలు ఎంతో రుణపడి ఎప్పటికి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.











# విఘ్నేశ్వర మహిళా సమాఖ్య, ఆర్పీ దివ్యశాంతి సంఘాల పై విచారణ చేపట్టిన రాష్ట్ర కార్యాలయపు అధికారులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేసవస్వామి పేటకు చెందిన, విజ్ఞేశ్వర మహిళా సమాఖ్యకు చెందిన సంఘాల సభ్యులకు 2022 సంవత్సరంలో బ్యాంక్ వారు మంజూరు చేసిన ఋణ మొత్తంలో వారికి తెలియకుండా ఆర్పీ కె దివ్య శాంతి కొంత మొత్తం తీసుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. మెప్మా పిడి పి శ్రీహరి 5 గురు సభ్యులతో కమిటి ఏర్పాటు చేసి విచారణ చేపట్టిన ప్రాథమిక నివేదికను హెడ్ అపీసు వారికి సమర్పించడమైనది. తదనుగుణంగా విఘ్నేశ్వర మహిళా సంఘాల ఆర్పీ దివ్యశాంతి, సంఘాలకు సంబంధించి జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు హెడ్ ఆఫీస్ నుండి 5 మంది సభ్యులతో కూడిన కమిటీ ఆదినారాయణ, ప్రభావతి, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్స్ వారి బృందం ఆధ్వర్యంలో గురువారం మెప్మా కార్యాలయం నందు విజ్ఞేశ్వర మహిళా సమాఖ్య ఆర్పీ కె దివ్యశాంతికి కేటాయించిన 36 సంఘాలకు గాను 8 ఎస్టీ (యానాది) సంఘాలను సంఘం వారీగా, సభ్యులను విచారించి, మీరు ఋణం ఎప్పుడు తీసుకున్నారు. ఎంత మొత్తము తీసుకున్నారు, ఇప్పటివరకు ఎంత మొత్తము చెల్లించారు, బ్యాంక్ ఖాతా వివరాలు, తదితర వివరాలను, ప్రతి సంఘ సభ్యురాలి వద్ద నుండి రాతపూర్వకంగా, మౌఖిక వివరణలను కమిటీ వారు తీసుకోవటం జరిగింది. ఇంకా కొంతమంది సంఘాల సభ్యులు పనుల నిమిత్తం బయటకు వెళ్ళిన కారణంగా వారి విచారణ పూర్తి కాలేకపోయింది. అందుకు గాను విఘ్నేశ్వర మహిళా సమాఖ్య పరిధిలోని సంఘాలకు గాను ప్రతి 3 సంఘాలకు ఒక్కో ని నియమించి, సంఘ సభ్యుల వారి ఇంటికి వెళ్ళి వారి వద్ద నుండి పలు వివరాలు సేకరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. 2022లో విజ్ఞేశ్వర మహిళా సమాఖ్య, సంఘ సభ్యులు తీసుకున్న బ్యాంకు రుణాల మొత్తం రుణాలు తీసుకున్న తేదీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత ఖాతా వివరాలు వంటివి. రుణాల సమయంలో జరిగిన ఇతర లావాదేవీలు, పరిస్థితులు సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించాల్సిన నివేదికను 4 రోజుల్లోపు ఈ కార్యాలయానికి సమర్పించాల్సిందిగా ఆదేశించానాము. అంతే కాకుండా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని సంఘాలలో బోగస్ ఋణాలకు సంభందించిన డేటాను బ్యాంక్, బ్రాంచ్ వారిగా అన్ని బ్యాంక్‌ల నుండి సేకరించుటకు 7 గురుతో ఒక కమిటీ ని నియమించటం జరిగినదని, అన్ని బ్యాంక్‌ల నుండి డేటాను స్వీకరించటం జరుగుతుంది. వచ్చిన డేటాను ఆన్ లైన్ చేసిన సంఘాల డేటాతో పరిశీలించి, ఆన్ లైన్లో లేని గ్రూపుల డేటాను అందులో ఋణం తీసుకున్న సభ్యులను విచారించి వారి ఇచ్చే వివరణ తీసుకొవడం, కమిటీ వారు విచారించన నివేదికను జతపరచి, పూర్తి నివేదికను త్వరలో మిషన్ డైరెక్టర్, ఏపీ మెప్మా తాడేపల్లి వారికి, జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని మెప్మా పీడీ పి శ్రీహరి తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగం పెంచాలి

**ప్రతి రైతు సేవ కేంద్రంలో గోని సంచులు, టార్పెల్ ఉండాలి**
**రవాణా శాఖ అధికారులు వాహనాలు ఏర్పాటు చేయాలి**
**ప్రతి రైతు సేవ కేంద్రాల పరిధిలోని రైతుల కు షెడ్యూల్ ఇవ్వాలి**
**ఇప్పటి వరకు 568 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు**
**రైతులు, మీడియా, ఎవ్వరైనా వరి కొనుగోలుకు సంబంధించి ఫోన్ చేసిన సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి**
**167 రైతు సేవ కేంద్రాల లో గోని సంచులు ఉండాలి**
**జిల్లాలో రైతన్న మీ కోసం కార్యక్రమాలు వంద శాతం చేయాలి**
**ఓటర్లు ను మ్యాపింగ్ చేయాలి**
**6, 7, 8 ఫారాలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 27)

నేటి నుండి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు స్పీడ్ పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రాత్రి జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రైతన్న మీ కోసం, ఎలక్షన్స్ కు సంబంధించి ఆర్‌డిఓలు, తహాశీల్దార్లు, యంపీడిఓలు, మండల వ్యవసాయ అధికారులు, ఆర్‌టిఓలు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు స్పీడ్ పెంచాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎలాంటి చిన్న సమస్య రాకుండా రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో గోని సంచులు, టార్పెల్ అందుబాటులో ఉండాలని, వీటిని ఫొటో తీసి వాట్సాప్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పంపించాలన్నారు. రవాణా శాఖ అధికారులు 1582 వాహనాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే 530 వాహనాలు అందుబాటులో ఉన్నాయని, వాహనాలు ఏర్పాటుకు సంబంధించి మోటార్ ఇన్స్పెక్టర్లకు లక్ష్యాన్ని నిర్దేశించాలని డిటిసిని ఆదేశించారు. ప్రతి రైతు సేవ కేంద్రాల పరిధిలోని రైతులకు షెడ్యూల్ ముందుగానే ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు 568 మెట్రిక్ టన్ను లు వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రేపటికి రెట్టింపు చేయాలన్నారు. రైతులు, మీడియా, ఎవ్వరైనా వరి కొనుగోలుకు సంబంధించి ఫోన్ చేస్తే సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలన్నారు. 167 రైతు సేవ కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. 74 రైస్ మిల్లర్లను వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని,వరి కోతలకు సంబంధించి రైతులకు ముందుగానే పూర్తి అవహగహన కలిగించాలని మండల వ్యవసాయ అధికారుల ను ఆదేశించారు. మండలాల్లో ట్రాక్టర్లు ను అందుబాటు లో ఉండేలా యంపిడిఓలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన రైతులకు గోని సంచులు టార్పాల్సిన పంపిణీ చేయవలసిన బాధ్యత మండల వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. జిల్లాలో రైతన్న మీ కోసం కార్యక్రమాలు వంద శాతం చేయవలసిన బాధ్యత సంబంధిత శాఖల అధికార్లదేనని తెలిపారు. ఓటర్లు మ్యాపింగ్ పూర్తి చేయాలని, 6,7, 8 ఫారాలు పెండింగ్ లేకుండా చేయాలని, బిఎల్ఓలకు ఐడి కార్డులతో పాటు టాగ్స్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, పౌరసరఫరాల శాఖ డిఎం, డిఎస్ఓ జిల్లా కలెక్టరేట్‌లోని ఎలక్షన్ పర్యవేక్షకులు షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ వారి 57వ వార్షికోత్సవం




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 27)

భారతదేశం లోని ప్రముఖ వ్యవసాయ ఉత్పతుల తయారి సంస్థ అయిన ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, ముంబయి వారు కంపెనీ స్తాపించి 56 సంవస్తరాలు పూర్తి చేసుకొని, గురువారం 57వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశంలోని పలు దేవాలయాల్లో, వృధాశ్రమాలల్లో, పాటశాలల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు కంపెనీ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా తిప్పాయపాలెం గ్రామంలోని శ్రీ పట్టాభి సీతరామస్వామి దేవస్థానం, గిద్దలూరులోని ఆది ఆంధ్ర ఎద్యుకేషన్ సొసైటి వారి మానసిక వికలాంగుల ప్రత్యేక పాటశాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఏరిస్ కంపెనీ వ్యవసాయంలో ఉపయోగించే నాణ్యమైన పోషక ఎరువులను 140 కి పైగా బ్రాండ్లలో తయారు చేస్తుందని తెలిపారు. ఏరిస్ ఉత్పతులను వాడిన పొలాల్లో అధిక దిగుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు జి అమరయ్య, జి రాజేష్, శ్రీనివాసరావు, రామిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి పై అవిశ్వాసం పెట్టడం దారుణం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టడం దారుణమని యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వేంకటపతి, రాష్ట్ర కన్వీనర్ బత్తిన లక్ష్మీ శేఖర్ తెలిపారు. నెల్లూరు నగర మేయర్ పై అకారణంగా అవిశ్వాస తీర్మానం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ ఒంగోలు వచ్చారు. గిరిజన భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలోని కొన్ని రాజకీయ పార్టీలు అవిశ్వాస తీర్మానం పెట్టడం సరికాదన్నారు. రిజర్వేషన్ల ద్వారా గిరిజనులకు వచ్చిన అవకాశాలను దెబ్బతీయడం దారుణమన్నారు. నెల్లూరు నగర మేయర్ గా తన పదవికి వన్నె తెస్తున్న స్రవంతిని రాజకీయ పార్టీలకు చెందిన అగ్రవర్ణాలు అవిశ్వాస తీర్మానం పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ చర్యను రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాలు ఖండిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్ జోక్యం చేసుకొని ఏడాది పాలన పూర్తి చేసేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చెవూరి వెంకటేశ్వర్లు, నాయకులు చలంచర్ల ప్రసాద్, నారాయణ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన మైనంపాడు విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23, 24 తేదీలలో తిరుపతి జిల్లా చంద్రగిరి లో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థి గిరి వర్ధన్ ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22, 23, 24 తేదీలలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హై స్కూల్ ప్లస్ మైనంపాడు విద్యార్థి తన్నీరు. సాయి శ్రీవాణి ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరిద్దరూ త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారుల్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి రవికుమార్‌ను ప్రత్యేకంగా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయుడు ఓ హనుమాచారి పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారాని కై డిసెంబర్ 4న జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్

## విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

మార్కాపురం మెడికల్ కాలేజీ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్మించాలని, జిల్లా యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీ నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సీహెచ్ వినోద్, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్ రాజశేఖర్, ఏపీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె విజయ్, దేవ, కార్తీక్, పీడీఎస్‌యు నాయకులు శ్యాం తదితరులు విడుదల చేసారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అటువంటి ప్రకాశం జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంతం ఇంకా వెనుకబడి ఉన్నది. మార్కాపురానికి కేటాయించిన మెడికల్ కాలేజీ ప్రభుత్వ ఆధీనంలో కాకుండా పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) పేరుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూస్తుంది. ఇదే జరిగితే నిర్మించే మెడికల్ కాలేజీ పేదలకు కాకుండా ధనవంతులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మెడికల్ కాలేజీకి నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్సిటీ కేవలం బోర్డుకి పరిమితమైనది నిధులు కేటాయించక నిర్మాణం ప్రారంభించని కారణంగా చదువుల కోసం నేటికీ ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు పీజీకి రియంబర్స్మెంట్ రద్దు చేసిన కారణంగా ఉన్నత విద్యను కొనుక్కోవాల్సిన అనివార్య పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ట్రిబుల్ ఐటీ పేరుకు ప్రకటించారు తప్ప నేటికీ స్థల సేకరణ దశలోని ఉన్నది.ఆరు సంవత్సరాల చదువు పూర్తి చేయాలంటే మూడు ఊర్లు తిరిగి చదువుకోవాల్సిన వింత పరిస్థితి ట్రిబుల్ ఐటీ కి వచ్చింది.



**బంద్ డిమాండ్స్**

మార్కాపురం మెడికల్ కాలేజీని ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించాలి. ప్రకాశం జిల్లాకు కేటాయించిన యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటి, దర్శి, ఎర్రగొండపాలెం మోడల్ డిగ్రీ కాలేజీల నిర్మాణం చేపట్టాలి. అర్హులైన విద్యార్థులందరికీ షరతులు లేకుండా తల్లికి వందనం ఇవ్వాలి. పెండింగ్‌లో వున్న ఫీజు బకాయిలు విడుదల చేయాలి, జీవో నెంబర్ 77రద్దు చేసి పిజికి రీయంబర్స్మెంట్ వర్తింపచేయాలి. సంక్షేమ హాస్టళ్ళకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 3 వేలు పెంచాలి, వార్డెన్, సిబ్బంది, ట్యూటర్ పోస్టులు భర్తీ చేయాలి. సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల విలీనాలను ఆపాలి. కార్పోరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. మార్కాపురం, గిద్దలూరులో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. ఒంగోలులో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, చీమకుర్తిలో మైనింగ్ యూనివర్సిటీ, దర్శి డ్రైవింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి.

# ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ చెప్పారు. గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు వచ్చిన పురోగతిని సమీక్షించారు. జిల్లాలోని పరిస్థితిని కలెక్టర్ పి రాజాబాబు వివరించారు. ఫిజికల్ వెరిఫికేషన్ పూర్తయిందని, వాటిని సిస్టంలో ఆన్లైన్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరులోగా ఈ ప్రక్రియను కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసును కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, జాన్సన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వీధిల్లో శునకాలు, పందుల రాజ్యం దారి దాటేదెలా...!

### కుక్కల, పందుల బెడద ఇంకెన్నాళ్లు స్పందించండి సారూ




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 27)

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ రావిపాడు రహదారిపై పదుల సంఖ్యలో, సైన్యాన్ని తలపించేలా శునకాలు,వరాహాలు దారికాచి బాటసారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఉదయం వేళల్లో బడి పిల్లలు, వృద్ధులు దారి దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లవలసిందేనంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు, పందులు ఒకేచోట గుంపులుగా ఉంటున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 27)

కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతూ నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి మిరియం శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. గెజిట్ వచ్చిన తరువాత కందుకూరు పట్టణం నందు విజయోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని స్వాగతిస్తూ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంతో విజయోత్సవ సభను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని ఇబ్బందులు వచ్చినా మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రకాశం జిల్లాలో కందుకూరు నియోజకవర్గం కలపటం సంతోషకరమన్నారు. పార్టీలకు అతీతంగా కందుకూరులో విజయోత్సవ సభ జరుపుకోవడం నియోజకవర్గ ప్రజలందరికీ బాధ్యత అని తెలిపారు. త్వరలో కందుకూరు నియోజకవర్గంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలతో సమావేశమై భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేయబోతున్నట్లు శ్రీనివాసులు తెలిపారు.

# జిల్లా నేపథ్యంలో దేవరాజు గట్టు జంక్షన్లో కూటమి నాయకులు సంబరాలు

### జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకారం

### ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టిన ప్రజలు

### ఇన్చార్జి ఎరిక్షన్ బాబుకు అభినందనలు

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 27)

మార్కాపురం జిల్లా ఏర్పాటుకు మంత్రివర్గ ఉపసంఘం నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించిన నేపథ్యంలో పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు జంక్షన్ లో గురువారం సంబరాలు అంబరాన్నంటాయి. ముందుగా స్థానిక దేవరాజు గట్టు సమీపంలో మార్కాపురం నుంచి వస్తున్న ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకి టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన్ని పూల మాలలు, దుశ్శాలువాలతో ముంచెత్తారు. అనంతరం అక్కడ నుంచి మోటార్ సైకిల్ ర్యాలీలో అభివాదం చేస్తున్న ఇన్చార్జి ఎరిక్షన్ బాబు ద్విచక్ర వాహన ర్యాలీ జరిగింది. దారి పొడవునా టపాసులు పేల్చుతూ యువకులు కేరింతలు కొట్టారు. దేవరాజు గట్టు జంక్షన్ నుంచి పెద్దారవీడు మండల కేంద్రం వరకు వరకు ర్యాలీ జరిగింది. అక్కడ కూటమి నాయకులు, ప్రజల సమక్షంలో ఎరిక్షన్ బాబు కేక్ కట్ చేసి, ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను యాదవ్, టిడిపి నాయకులు తిరీపాలు గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం పై తర్లుపాడులో ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి పాలాభిషేకాలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 27)

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక బస్టాండ్ సెంటర్లో మార్కాపురం ను జిల్లా గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు కూటమి అభ్యర్థులు పాలాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య , జనసేన పార్టీ మండల గౌరవ అధ్యక్షులు వెలుగు కాశిరావు, మండల అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల వాంఛ అయినా మార్కపురం జిల్లా ని కూటమి ప్రభుత్వం ప్రకటించడంతో తర్లుపాడు మండలంలోని అన్ని పంచాయతీలలో పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ప్రజల సంబరాలు జరుపుకుంటున్నార న్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు కష్టాలు తీరుతాయని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. జిల్లా ప్రకటించడంతో ప్రజలకు సుదూరంగ ప్రయాణించే సమస్య తప్పిందని, దీంతో ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడే పరిస్థితి తప్పింద న్నారు. జిల్లా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండమన్నారు. జిల్లా ఏర్పాటుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషి ఎనలేనిది అన్నారు. జిల్లా కావడం మూలాన పశ్చిమ ప్రాంత ప్రజల యొక్క కష్టాలు తీరి ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, మండల మాజీ సొసైటీ అధ్యక్షుడు టి వెలుగొండ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పి గోపీనాథ్ చౌదరి, కందుల చిట్టిబాబు, నంగుల లక్ష్మయ్య, ఎం వెంకట్, జి సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, కాలంగి శ్రీనివాసులు, కోలగట్ల కాశీశ్వర రెడ్డి, వి వెంకటరెడ్డి, కే గంగాధర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వి రాజారాం రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, కూచిపూడి రోశప్ప నాయుడు, గుర్రపు సాల నరసింహారావు, నంద్యాల పెద్ద కాశయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, డి శ్యాం ప్రసాద్, ఆర్ గురువయ్య, పి ఫిరోజ్, ఎస్ కే, ఖాసీం అలీ మరియు జనసేన పార్టీ తర్లుపాడు మండల సొసైటీ అధ్యక్షులు వెలుగు క్రాంతి కుమార్ మార్కాపురం జనసేన వీర మహిళ సిద్ధం కృష్ణవేణి,మండల ఉపాధ్యక్షురాలు సురే సువర్ణ, ఎస్ కే కైరు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ అఫ్రోజ్, పటాన్ కరీముల్లా, గంజరపల్లి మహేష్, కొండే బోయిన సునీల్, గుంటూరు మోషే, చీకటి శివకాశి, గొప్ప రాజు శ్రీనివాసులు, షేక్ బాషా, ఎస్కే బాదుల్లా, గుంటు ప్రేమ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో కెజీబీవి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

2026 మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలోని కేజీబీవీల్లో విద్యార్థినులంతా వంద శాతం ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనీల్ కుమార్ దాసరి ఆదేశించారు. జిల్లాలోని 28 కేజీబీవీలకు చెందిన ప్రిన్సిపాల్స్‌తో ఒంగోలులోని తన ఛాంబర్‌లో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిసీ మాట్లాడుతూ జిల్లాలోని కేజీబీవీల్లో 1077 మంది విద్యార్థినులు పదవ తరగతి చదువుతున్నారని తెలిపారు. గత ఏడాది కేజీబీవీల్లో పదవ తరగతికి సంబంధించి మంచి ఫలితాలు వచ్చాయని, వచ్చే ఏడాది మార్చిలో 100 శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థినులకు వంద రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com